
పెన్ పవర్
తెలంగాణ రౌండప్
గురువారం 10 జూలై 2025 పేజీలు 8

By Regd. Post with Acknowledgement Due

hmda
HYDERABAD METROPOLITAN DEVELOPMENT AUTHORITY
Swarnajayanthi Complex, Ameerpet,
Hyderabad -500038.

Lr.No.News Arcticle/Dundigal//PLG/MEDHMDA/2024 Date:06.02.2024

To,
The Additional Collector (ULBs),
Integrated District Office Complex,
Antaipally Village,
Shamirpet Mandal,
Medchal- Malkajgiri Dist
Telangana-500078.

Sir,

Sub: HMDA – Planning – Medchal – News Article published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu- Unauthorized constructions of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits– Request to instruct the concerned to take necessary action and report compliance - Reg.

Ref: 1. Lr.No.1803/Policy /PLG/HMDA/2020, dt.19.03.2020
2. News Article published in Pen Power dt: 25.01.2024.

******

Vide reference to the subject and reference 2nd cited, News item published in Pen Power with a title "Prajaprathinidulaku.. Yenni Prayojanalu" regarding Unauthorized construction of sheds in Govt. land in Sy.No.77,78 &131 etc of Dundigal Municipality Limits, Medchal-Malkajgiri Dist.

In this regard, you are requested to give necessary instructions to the concerned to verify the news article and take necessary action on the unauthorized construction of sheds if any taken up in Government land in Sy.No.77,78 &131 etc of Dundigal and also instruct them to report compliance within 7 days from the date of receipt of this letter to this office so as to take further necessary action.

Encl: News Article published in Pen Power dt: 25.01.2024

Yours faithfully

For Metropolitan Commissioner

Copy to:
1. The Commissioner, Dundigal Municipality, Medchal- Malkajgiri Dist. Pincode-500043.
2. The Tahsildar, Dundigal- Gandimaisamma, Medchal- Malkajgiri Dist. Pincode-500043.

//t.c.f.b.o//

DAO-II (BR), HMDA

బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాల కూల్చివేతకు హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ లేఖ..

# బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలు..! విక్రయించి పంపకాలకు సిద్ధం..?

- "రెవెన్యూ-మున్సిపల్" అండ..! అక్రమార్కులకు ఏల బెంగ..!
- హెచ్ఎండిఏ-లోకల్‌బాడీ.. ఆదేశాలు బేఖాతర్.. నిబంధనలకు తిలోదకాలు..

**మాధవ్ పత్తి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 9:**

ప్రభుత్వ భూమి పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..! అనుమతులు లేకపోయినా మున్సిపల్ అధికారుల సహకారంతో..! ఇద్దరు బీఆర్ఎస్ నాయకుల అక్రమ కట్టడాలకు, రక్షణగా ఉంటూ బరితెగించి సహకరిస్తున్నారు.. 2024 జనవరి 25న "ప్రజాప్రతినిధులకు ఎన్ని ప్రయోజనాలో" అన్న శీర్షికతో పెన్ పవర్ దినపత్రికలోని వార్తా కథనానికి స్పందించిన హెచ్ఎండిఏ కమిషనర్, మేడ్చల్ లోకల్‌బాడీని ఆదేశించారు.. దీంతో మేడ్చల్ జిల్లా లోకల్‌బాడీ అదనపు కలెక్టర్ 2024 ఫిబ్రవరి 6న, దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్‌కి..!దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కు సంబంధిత అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. అయినప్పటికీ అప్పట్లో బీఆర్ఎస్ నేతలవద్ద, రెండు శాఖల అధికారులు ఉడతభక్తిని ప్రదర్శించి, నేతల నిర్మాణాలకు సహకరించారు.. ప్రభుత్వ భూమి సరిహద్దులో ఉన్నప్పటికీ రెవెన్యూ "ఎన్‌వోసి" ప్రస్తావనపై తహశీల్దార్ ప్రశ్నించకుండా సహకరించగా.! అనుమతులు లేకపోయినా అప్పటి మున్సిపల్ కమిషనర్ మూడు అక్రమ నిర్మాణాలకు అండగా నిలిచారు.. ఈ వ్యవహారం ఇద్దరు అధికారుల చేతివాటాన్ని బట్టబయలు చేస్తున్నాయి అనడంలో సందేహం లేదు.. ఇపుడు కొత్తగా వచ్చిన కమిషనర్ సైతం బీఆర్ఎస్ నేతలకు కట్టబెట్టేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.. ప్రభుత్వ భూమి కబ్జాను పేర్కొన్న తహశీల్దార్, చర్యలు తీసుకోలేదు..? మాజీ కౌన్సిలర్ అక్రమ షెడ్డును కూల్చివేసిన తర్వాత మళ్ళీ నిర్మించడానికి మున్సిపల్‌కి భారీగా ముడుపులు ముట్టాయని ఆరోపణలు ఉన్నాయి..! హెచ్ఎండిఏ, లోకల్‌బాడీస్ ఆదేశాలు ధిక్కరించిన అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

-2లో



సర్వే నెం.131 ప్రభుత్వ భూమి ఆక్రమణ, అనుమతులు లేని బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణం..

- బహదూర్‌పల్లి సర్వే నెం.128 పట్టాభూమి పత్రాలతో.. 131 ప్రభుత్వ భూమి ఆక్రమణ..
- పట్టా భూమి పక్కనే ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ రెవెన్యూ ఎన్‌ఓసి లేదు..
- మూడు అక్రమ కట్టడాలకు మున్సిపల్ అనుమతులు లేవు..
- "హెచ్ఎండిఏ- లోకల్‌బాడీ" చర్యలకు ఆదేశించినా ముడుపులకే ప్రాధాన్యత..
- గత సంవత్సరం పాక్షిక చర్యలతో రెవెన్యూ, మున్సిపల్ బహిరంగ సహకారం..
- కూల్చివేసిన అక్రమ కట్టడాలకు భేరం కుదుర్చుకుని కబ్జాలు ప్రోత్సాహం..
- టెక్ మహీంద్రా సమీపంలో సర్వే నెంబర్ 77, 78లో బీఆర్ఎస్ నేత భారీ అక్రమ షెడ్డు..
- బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలపై 2024 ఫిబ్రవరి 6న చర్యలకు ఆదేశాలు..
- హెచ్ఎండిఏ-లోకల్‌బాడీ ఆదేశాలతో అక్రమ 2024 జూలై 3న షెడ్డు కూల్చివేత..
- అక్టోబర్ 17న మరో 3 అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, మున్సిపల్ మొక్కుబడి చర్యలు..!
- కూల్చివేసిన ఇద్దరు బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాల్లో పనులు పూర్తి..

## విచారణ పేరుతో రాజకీయ ప్రేరేపిత కుట్రలు




హైదరాబాద్ పెన్ పవర్: విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రేరేపిత కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. "ఎన్డీయే పాలిత బిహార్, గుజరాత్‌లో వంతెనలు కూలడం సర్వసాధారణం. అయినప్పటికీ అక్కడ విచారణలు, చర్యలుండవు. అదే మేడిగడ్డలో 2 పిల్లర్లు కుంగితే హడావిడి చేస్తారు. ఎన్డీఎస్ఏ వేగంగా విచారణ చేపడుతుంది. రాజకీయ ప్రేరేపిత నివేదికలు ఇస్తారు" అని హరీశ్‌రావు విమర్శించారు.

## కల్తీ కల్లు ఘటన.. రాష్ట్ర ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోంది

హైదరాబాద్ పెన్ పవర్: కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వాలని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ఘటనలో ఇవాళ ఒకరు, నిన్న ఇద్దరు.. మొత్తం ముగ్గురు చనిపోయినట్లు సమాచారం ఉందని చెప్పారు.

-3లో



# బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలు..! విక్రయించి పంపకాలకు సిద్ధం..?




131 ప్రభుత్వ భూమి కబ్జా, మున్సిపల్ పర్మిషన్ లేని నిర్మాణం కూల్చివేతలో, అప్పటి కమిషనర్, టిపిఎస్ సంజునా.. పాత చిత్రం..



గతేడాది జూలై 3న బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ అక్రమ షెడ్డు కూల్చివేత.. ఫైల్‌ఫోటో..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ


పెన్ పవర్
పెన్ పవర్
తెలంగాణ రౌండప్
బుధవారం 19 మార్చి 2025 పేజీలు 8
కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో..!
బరితెగించి పనులు..!
●హెచ్ఎండిఏ - లోకల్‌బాడీ.. ఆదేశాలు బేఖాతర్..
●బీఆర్ఎస్ నేతల అక్రమ నిర్మాణాలకు..! రెవెన్యూ, మున్సిపల్ అండ..?


పెన్ పవర్
2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP | పెన్ పవర్ | 19 బుధవారం, మార్చి 2025
కూల్చివేసిన అక్రమ కట్టడాల్లో..! బరితెగించి పనులు..!

అధికారులు..! సర్వే నెం.131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి..! మున్సిపల్ అనుమతులు కూడా తీసుకోకుండా చేపడుతున్న అక్రమ కట్టడాలపై..! అటు రెవెన్యూ అధికారులు,

ఇటు దుండిగల్ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకుండా, నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.. ఈ రెండు శాఖల అధికారులు అక్రమ నిర్మాణాల దందాలో ఆరితేరారు.. ప్రభుత్వ భూమిని ఆక్రమించి, మున్సిపాలిటీ నుండి ఎలాంటి అనుమతుల్లేని మూడు అక్రమ నిర్మాణాలకు టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా బహిరంగంగానే సహకరిస్తుండగా, గత కమిషనర్ అడుగుజాడల్లోనే ప్రస్తుత కమిషనర్ పయనిస్తున్నారు.. భారిషెడ్డు నిర్మాణానికి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండానే నిర్మించిన అక్రమ షెడ్డును 2024 జూలై 3న కూల్చివేసినప్పటికీ..! మాజీ కౌన్సిలర్ బరితెగించి షెడ్డును మళ్ళీ నిర్మించి అద్దెకు కూడా ఇచ్చినా నేటికీ చర్యల్లేవు..! ఇద్దరు బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలపై, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు బరితెగించి సహకరిస్తున్నారు.. ఈ వ్యవహారంలో "హెచ్ఎండిఏ-లోకల్‌బాడీస్" ఉన్నతాధికారుల ఆదేశాలను సైతం బుట్ట దాఖలు చేశారు.. రెవెన్యూ ఎన్‌వోసి తీసుకోకుండా ప్రభుత్వ స్థలం కలుపుకుని కబ్జాచేసి నిర్మాణాలు

**కూల్చివేసిన అక్రమ నిర్మాణాల్లో.. చకచకా పనులు ముగించేసి.. ఫేక్ పర్మిషన్‌లతో సక్రమం చేసే యోచనలో అధికార యంత్రాంగం సిద్ధమైనట్లు సమాచారం.. అక్రమార్కులకు సహకరించేందుకే, దుండిగల్ రెవెన్యూ, అండ్ మున్సిపల్ అధికారుల విధులు నిర్వర్తిస్తున్నారా అంటూ విమర్శలు లేకపోలేదు.. బహదూర్‌పల్లి సర్వే నెం.131 ప్రభుత్వ స్థలం ఆక్రమణ, మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు అక్రమ కట్టడాలపై 2024 అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ కూల్చివేతలు చేపట్టారు.. అక్రమార్కులు రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఏమేరకు ముడుపులు ముట్టచెప్పారో కానీ.. మరుసటి రోజు నుండే యధావిధిగా పనులు చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది.. బుధవారం కూడా కూల్చిన నిర్మాణాలు పూర్తి చేశారని ఆధారాలతో ప్రస్తుత కమిషనర్ వెంకటేష్ నాయక్, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజునా దృష్టికి తీసుకెళ్ళినా చర్యల ఊసే లేనట్లు స్పష్టమవుతుంది..**



సంబంధిత మాజీ కౌన్సిలర్ అక్రమ షెడ్డు పూర్తిచేసి ఇలా అద్దెకు..

చేపడుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తుండగా..! అక్రమ కట్టడాలకు, షెడ్డుకు అనుమతులు లేకపోయినా..! ముడుపులకే ప్రాధాన్యత ఇచ్చారు.. చట్టాలను అమలు చేయాల్సిన అధికారులు..! హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలను కూడా చిత్తు కాగితంలా పడేశారు..

## ఆ 3 అక్రమ కట్టడాల్లో..లక్షల రూపాయలు చేతులు మారబోతున్నాయా..?

రెవెన్యూ 'ఎన్ఓసి' లేదు..! మున్సిపల్ అనుమతులు లేవు..!అయినప్పటికీ అక్రమ నిర్మాణాలను సక్రమం చేసే యోచనలో అధికారులు సమాయత్తం అయినట్టు ఆరోపణలు వస్తున్నాయి.. తిలాపాపం తలాపిడికెడు అన్న చందంగా పంచుకోవడానికి, లక్షల రూపాయలు చేతులు మారబోతున్నట్లు వినికిడి.. దుండిగల్ మండలం బహుదూర్‌పల్లి సర్వే నెం. 128 పట్టాభూమితో..!సర్వే నెం. 131 ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మిస్తున్న..! బీఆర్ఎస్ నేతకు చెందిన మూడు అక్రమ భవన నిర్మాణాలకు.. రెవెన్యూ నుండి 'ఎన్ఓసి' లేదు.. మున్సిపల్ అధికారుల నుండి నిర్మాణ అనుమతులు లేవు..! అయినప్పటికీ యధేచ్ఛగా పనులు చేపట్టడం అధికారుల చేతివాటానికి నిదర్శనం.. ప్రభుత్వ భూమికి, పట్టా భూమికి సరిహద్దు ఉన్నట్లయితే రెవెన్యూ ఎన్‌వోసి తప్పనిసరి..! కానీ కబ్జాదారుల కోసమే అధికారుల విధులు ముడిపడి ఉన్నాయని నిరూపించారు.. త్వరలో ఈ 3 అక్రమ నిర్మాణాలకు భారిన మొత్తంలో సెటిల్మెంట్‌లకు సిద్ధం అయినట్టు తెలుస్తోంది..

## ప్రస్తుత కమిషనర్ అయినా చర్యలు తీసుకుంటారా..?

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 131 ప్రభుత్వ భూమి ఆక్రమణతో బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణాలపై..! మరో బీఆర్ఎస్ నేత అక్రమ షెడ్డుపై 2024 ఫిబ్రవరి 6న హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ ఆదేశాలతో..! గత అక్టోబర్ 17న రెవెన్యూ, మున్సిపల్ సంయుక్తంగా కూల్చివేశారు.. అయినప్పటికీ మళ్ళీ యధావిధిగా పనులు కొనసాగించి రంగులు వేశారు.. గతంలో కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళినా మామూళ్ళ మత్తులో చర్యలకు దూరంగా ఉంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ప్రస్తుతం కొత్తగా వచ్చిన కమిషనర్ అయినా చర్యలు తీసుకుంటారా లేదా అనే సందిగ్ధంలో ఉంది..కూల్చివేసిన బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలు మళ్ళీ ఎందుకు నిర్మించారో..! ఏ అధికారుల ప్రమేయం ఉందో "హెచ్ఎండిఏ- లోకల్‌బాడీ" అధికారులు తేల్చాలి.. అక్రమ కట్టడాలకి అనుమతులు లేవని తెలిసిన..! దుండిగల్ మున్సిపల్ అధికారులు..! 131 ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించిన రెవెన్యూ అధికారులు చర్యలకు దూరం ఉండటం ముడుపులే కారణంగా ఆరోపిస్తున్నారు..



బీఆర్ఎస్ నేత అక్రమ నిర్మాణాలు కూల్చివేత నాటి.. ఫైల్‌ఫోటో..



కూల్చివేతల ఫైల్‌ఫోటో..

# అప్పన్న స్వామి భక్తుల సేవలో కందాళ శ్రీనివాస కుటుంబం





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూలై 9:** సింహాచలం దేవస్థాన గిరి ప్రదక్షిణ సందర్భంగా వచ్చే భక్తులకు అల్పాహారం అందించేందుకు ప్రతి సంవత్సరం అప్పన్న గిరి ప్రదక్షిణ సమయంలో రెండు రోజులు ముందుగా హైదరాబాద్ కూకట్ పల్లి నుండి కందాళ శ్రీనివాస్ కేటరింగ్ ఆధ్వర్యంలో వంద మంది కుటుంబ సభ్యులు, సహాయకులతో వచ్చి ఇక్కడే వంటలు అవసరాన్ని బట్టి మూడు నుండి ఐదురకాల అల్పాహారాన్ని భక్తులకు ఉచితంగా అందిస్తూన్నారు. తయారీకి సంబంధించి పాత్రలను వస్తువులు పదార్థాలు హైదరాబాదు నుండి తీసుకుని వచ్చి మహార్పదార్థము స్వయంగా భార్య తయారు చేసి భక్తులకు అందజేస్తున్నారు. వారి ఆదాయంతో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామని కందాల శ్రీనివాస్ తెలియజేశారు.

## కల్తీ కల్లు ఘటన.. రాష్ట్ర ప్రభుత్వం నిజాలు దాచాలని చూస్తోంది

- మొదటి పేజి తరువాయి

కల్తీ కల్లు ఎప్పటి నుంచి అమ్మారు? ఎంతమంది తాగారు? అనే పూర్తి సమాచారాన్ని ప్రభుత్వం సేకరించాలన్నారు. బాధితులు 20 మంది కంటే ఎక్కువ ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇప్పుడిప్పుడే మరికొందరు ఆసుపత్రిలో చేరుతున్నారని వివరించారు.


కల్తీకల్లు ఘటనలో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీతారాం (47) బుధవారం ప్రాణాలు విడిచాడు. వనపర్తి జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన సీతారాం, అనిత దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. తొమ్మిదేళ్ల క్రితం బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చి హైదర్‌నగర్‌లో ఉంటూ సీతారాం మేస్త్రీగా పని చేస్తున్నాడు.

## రాజకీయ పార్టీలలో విభేదాలు, గొడవలు సహజమే: మంత్రి వివేక్

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తనకు విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ప్రచారానికి రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తెరదించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయంపై స్పష్టత ఇచ్చారు. “జిల్లాకు ఎమ్మెల్యేనే రాజు. ఆ రాజుకు మంత్రులుగా మా సహాయం అవసరమైతే తప్పకుండా చేసి పెడతాం” అని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలలో గ్రూపులు, గొడవలు చాలా సాధారణమని, రాష్ట్రంలోని ప్రతి పార్టీలోనూ ఇలాంటివి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో, “బీఆర్ఎస్‌లో కేటీఆర్, కవిత మధ్య గొడవలు లేవా?” అని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని వివేక్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను మీనాక్షి నటరాజన్ గుర్తిస్తున్నారని, అందరికీ తగిన అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు.

ఓదే సందర్భంగా ఆయన గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మంత్రులను కలవడానికి కూడా ప్రజలకు అవకాశం ఉండేది కాదని ఆరోపించారు. తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలా కాదని, పాశమైలారం ఘటన జరిగిన వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం నింపారని గుర్తుచేశారు. గతంలో కొండగట్టులో అంత పెద్ద ప్రమాదం జరిగినా కేసీఆర్ కనీసం అటువైపు వెళ్లలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా మంత్రులను కలుస్తున్నారని అన్నారు. కార్మికులు, గిగ్ వర్కర్ల హక్కుల కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి కనీస వేతనం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివేక్ హామీ ఇచ్చారు.

## ముస్లిం ఓట్లే టార్గెట్.. జూబ్లీ హిల్స్ సీటుపై బీఆర్ఎస్ కొత్త ఎత్తులు..!




**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇక్కడ మొత్తం 3,94,886 మంది ఓటర్లున్నారు. ఇందులో పురుషులు 2,07,932 మహిళలు 1,86,935, ఇతరులు 19 మంది ఉన్నారు. వీరిలో ముస్లింల ఓట్లే 1.23 లక్షలు కావడం గమనార్హం. ఇక్కడి నుంచి గెలవాలంటే తప్పకుండా ముస్లిం ఓట్లు రాబట్టుకోవాల్సి ఉంటుంది. ఈ సెగ్మెంట్ 2009లో కొత్తగా ఏర్పాటైంది.

తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, దివంగత మాజీ మంత్రి పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత 2014, 2018, 2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ గెలిచారు. 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి గోపీనాథ్ తన సమీప ప్రత్యర్థి, ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఓడించారు. ఆ తర్వాత గోపీనాథ్ బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారు. 2023 ఎన్నికల వరకు ఆయన విజయం సాధిస్తూ వచ్చిన ఆయన ఇటీవలే గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

త్వరలోనే నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో సిట్టింగ్ సీటును నిలబెట్టుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ప్రారంభించింది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలో పేద ముస్లింలు నివసించే బస్తీలే ఎక్కువగా ఉన్నాయి. ఎర్రగడ్డ, బోరబండ, యూసుఫ్ గూడ, వెంగళరావు నగర్, రహ్మత్ నగర్, షేక్ పేట్ వంటి డివిజన్లు దీని పరిధిలోకి వస్తాయి. ఈ నేపథ్యంలో ఈ సారి మైనారిటీ అభ్యర్థిని బరిలో దించాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లుగా కూడా ప్రచారం జరుగుతోంది.

### బీఆర్ఎస్ కు 43% ఓట్లు!

వరంగల్ జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్సీ నేతృత్వంలో పకడ్బందీగా సర్వే చేయించింది. ఎవరిని బరిలోకి దించాలనే అంశంపై నాలుగు టీమ్స్ నుంచి కచ్చితమైన గ్రౌండ్ రిపోర్టు తీసుకుంది. ప్రస్తుత పరిస్థితిలో బీఆర్ఎస్ జూబ్లీ హిల్స్ నుంచి పోటీ చేస్తే 43% ఓట్లు సాధిస్తుందని రిపోర్టు వచ్చినట్టు సమాచారం. ఇదిలా క్యాండిడేట్లుగా ఎవరిని పెట్టాలన్న దానిపైనా పార్టీలో విస్తృత చర్చ నడుస్తోంది.

దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత, రావుల శ్రీధర్ రెడ్డి, పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్ రెడ్డి పేర్లు ప్రాథమికంగా పరిశీలించినట్టు సమాచారం. అయితే అభ్యర్థి గెలుపునకు మైనార్టీల ఓట్లు కీలకం కావడంతో ఏం చేద్దామనే యోచనలో పడింది గులాబీ పార్టీ. ఆ సామాజిక వర్గానికి చెందిన బలమైన అభ్యర్థిని బరిలోకి దించేందుకు ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ క్రమంలోనే ఇవాళ తెలంగాణ భవన్ లో మైనార్టీ నేతలతో మాజీ మంత్రి హరీశ్ రావు కీలక సమావేశం నిర్వహించినట్టు తెలుస్తోంది.

# కేంద్ర ప్రభుత్వం ఇప్పుడేం చెబుతుంది?: కవిత



**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్‌లో మరో వంతెన కూలిన ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ప్రమాదాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ గొప్పగా చెప్పుకునే 'గుజరాత్ మోడల్', 'డబుల్ ఇంజన్ సర్కార్' పనితీరు ఇదేనా అంటూ ఘాటు విమర్శలు చేశారు.డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లోనే వంతెనలు ఎందుకు కూలుతున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ ఘటనతో బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్ మరోసారి బయటపడిందని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలు తీస్తున్న ఇలాంటి నిర్లక్ష్యంపై బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారుల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) లేదా ఇతర ఏజెన్సీలతో ఈ ఘటనపై విచారణ జరిపించాలని కోరారు.ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో ప్రజల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని విమర్శించారు. "మొన్న మోర్బీ వంతెన కూలి వందల మంది చనిపోయిన ఘటన మరువక ముందే, ఇప్పుడు గంభీర వంతెన కూలి పది మంది మృతి చెందడం బాధాకరం. బీజేపీయేతర రాష్ట్రాల్లో చిన్న సంఘటన జరిగితే రాద్ధాంతం చేసే కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏం సమాధానం చెప్తుంది?" అని కవిత ప్రశ్నించారు.గుజరాత్‌లోని వడోదర జిల్లాలో మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన మంగళవారం కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో పలు వాహనాలు నదిలో పడిపోగా, సుమారు పది మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం.

## కేసీఆర్ పాలనలోనే నీటి వాటాలో తెలంగాణ అన్యాయం : మంత్రి ఉత్తమ్ కుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:**కేసీఆర్ పాలనలోనే నీటివాటాలో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. జులై 9న ప్రగతి భవన్ లో కృష్ణా జలాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు ఉత్తమ్. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు,ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయం, ఏపీ నీళ్ల దోపిడి, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం గురించి వివరించారు మంత్రి ఉత్తమ్. 2014 కంటే ముందు.. కేసీఆర్ అధికారంలోకి రాక ముందు.. కృష్ణా నది నుంచి ఏపీ వెళ్లే నీటి సామర్థ్యం రోజుకు 4.1 టీఎంసీగా ఉండేదని చెప్పారు మంత్రి ఉత్తమ్. కేసీఆర్ సీఎం అయిన తర్వాత.. కృష్ణా నుంచి ఏపీకి నీటిని తరలించే సామర్థ్యం రోజుకు 9.6 టీఎంసీకి పెరిగిందని చెప్పారు.. అంటే కేసీఆర్ పరిపాలనలో కృష్ణా నదిలో తెలంగాణ నీటి వాటాకు తీవ్ర అన్యాయం జరిగిందని వివరించారు. కేసీఆర్ కంటే ముందు ఉన్న కెపాసిటీ.. కేసీఆర్ పాలనలో డబుల్ అయ్యింది.. తెలంగాణ నీటి వాటాకు కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారని ఫైర్ అయ్యారు ఉత్తమ్. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కెపాసిటీ 2005 వరకు 44 వేల క్యూసెక్కులు ఉంటే.. 2020 నాటికి 92 వేల క్యూసెక్కులకు పెంచారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే తెలంగాణకు ఈ అన్యాయం జరిగిందని వివరించారు.

# కస్టమర్లకు ఆ ఆరు బ్యాంకులు శుభవార్త! ఆ ఖాతాల మినిమం బ్యాలెన్స్ ఛార్జీలు రద్దు

- ఖాతాదారులకు పలు ప్రభుత్వ రంగ బ్యాంకుల శుభవార్త
- సేవింగ్స్ ఖాతాలపై కనీస బ్యాలెన్స్ ఛార్జీల రద్దు
- ఎస్బీఐ, పీఎన్బీ, కెనరా బ్యాంక్ సహా జాబితాలో మరిన్ని
- జూలై 1 నుంచి బ్యాంక్ ఆఫ్ బరోడాలో కొత్త నిబంధన అమలు
- వినియోగదారులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- ఇటీవలే నిర్ణయం ప్రకటించిన ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా




**హైదరాబాద్ పెన్ పవర్:**దేశంలోని కోట్లాది మంది బ్యాంకు ఖాతాదారుల కు ఇది శుభవార్త. సేవింగ్స్ ఖాతాలలో కనీస నిల్వ (మినిమం బ్యాలెన్స్) లేకుంటే విధించే ఛార్జీలను పలు ప్రభుత్వ రంగ బ్యాంకులు రద్దు చేశాయి. ఈ నిర్ణయంతో సాధారణ, మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గనుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) సహా మరిన్ని బ్యాంకులు ఈ జాబితాలో చేరాయి.బ్యాంక్ ఆఫ్ బరోడా ఇటీవల జూలై 1, 2025 నుంచి తమ సాధారణ సేవింగ్స్ ఖాతాలపై ఈ ఛార్జీలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ప్రీమియం ఖాతాలకు ఈ మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఇదే బాటలో ఇండియన్ బ్యాంక్ కూడా జూలై 7, 2025 నుంచి అన్ని రకాల పొదుపు ఖాతాలపై మినిమం బ్యాలెన్స్ ఛార్జీలను రద్దు చేస్తున్నట్లు వెల్లడించింది.కెనరా బ్యాంక్ కూడా ఈ ఏడాది మే నెలలో సాధారణ సేవింగ్స్ ఖాతాలతో పాటు ఎన్ఆర్ఐ, శాలరీ ఖాతాలపై కూడా ఈ ఛార్జీని తొలగించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ), బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా తమ వినియోగదారులకు ఊరటనిస్తూ ఇదే విధమైన నిర్ణయం తీసుకున్నాయి. దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) కూడా గతంలోనే ఈ ఛార్జీలను రద్దు చేసింది. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా, ఖాతాదారులకు ఆర్థిక సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో బ్యాంకులు ఈ నిర్ణయాలు తీసుకుంటున్నాయి.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేఏ పాల్ కీలక ప్రకటన

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేస్తామన్న కేఏ పాల్
- బీసీ నేతలను బీజేపీ వాడుకుని వదిలేస్తోందని మండిపాటు
- జైలు నుంచి వచ్చిన తర్వాత కవిత బీజేపీ గానం చేస్తోందని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**బీసీ నేతలను బీజేపీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుని వదిలేస్తోందని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఈటల రాజేందర్‌కు బీజేపీలో ఇదే గతి పట్టిందని విమర్శించారు.బీసీ నేత బండి సంజయ్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించిన బీజేపీ, ఇప్పుడు బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని పాల్ ఎద్దేవా చేశారు. "బీసీ పార్టీ అని చెప్పుకునే బీజేపీ, బండి సంజయ్‌ను ఎందుకు పదవి నుంచి దించేసింది? ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్ వంటి బీసీ నేతలను కాదని బ్రాహ్మణ వర్గానికి చెందిన రాంచందర్ రావుకు ఎలా అవకాశం కల్పించారు?" అని ఆయన ప్రశ్నించారు. తాను బ్రాహ్మణులకు వ్యతిరేకిని కాదని, కానీ బీజేపీ బీసీ ముసుగు ధరించి ఇలాంటి పనులు ఎలా చేస్తుందని నిలదీశారు.ఇదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపైనా పాల్ విమర్శలు గుప్పించారు. కొద్ది రోజులు జైలులో ఉండి రాగానే కవిత బీజేపీ గానం చేస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే కవితను బీసీ నినాదంతో తెరపైకి తెచ్చారని అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజా శాంతి పార్టీ కూడా పోటీ చేస్తుందని కేఏ పాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# SRH, HCA వివాదం లో బిగ్ ట్విస్ట్.. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావు అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** సన్?రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజ్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వివాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో హెచ్?సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావును సీఐడీ అరెస్ట్ చేసింది. జగన్మోహన్ రావుతో పాటు హెచ్?సీఏ బాడీని మొత్తం సీఐడీ అదుపులోకి తీసుకుంది.

కాగా, 2025 ఐపీఎల్ సందర్భంగా ఎస్ఆర్?హెచ్ యాజమాన్యం, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మధ్య టికెట్ల గురించి వివాదం జరిగిన విషయం తెలిసిందే. ఓ మ్యాచ్ సందర్భంగా తమకు టికెట్స్ కేటాయించలేదని స్టేడియంలోని కార్పొరేట్ బాక్స్?కు హెచ్?సీఏ తాళం వేసింది. ఈ ఘటనతో విసిగిపోయిన ఎస్ఆర్?హెచ్ యాజమాన్యం హైదరాబాద్ వదిలిపోతామని హెచ్చరించింది. ఈ వివాదం రాష్ట్రంలో సంచలనంగా మారడంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఎస్ఆర్?హెచ్, హెచ్?సీఏ వివాదంపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. హెచ్?సీఏ




ప్రెసిడెంట్ టికెట్ల కోసం ఎస్ఆర్?హెచ్ ఫ్రాంచైజ్?ని ఇబ్బందులకు గురి చేసినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. ఎస్ఆర్?హెచ్ యాజమాన్యం10 శాతం టికెట్లు ఫ్రీగా ఇస్తామన్నప్పటికీ.. 20 శాతం టికెట్లు కావాలని ఎస్ఆర్?హెచ్ యాజమాన్యంపై హెచ్?సీఏ ఒత్తిడి తెచ్చినట్టు దర్యాప్తులో గుర్తించారు విజిలెన్స్ అధికారులు.

ఫ్రీగా 10 శాతం కంటే ఎక్కువ టికెట్లు ఇచ్చే ప్రసక్తే లేదని ఎస్ఆర్?హెచ్ తేల్చి చెప్పడంతో ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారు. ఇందుకు హెచ్?సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఎస్ఆర్?హెచ్ యాజమాన్యం ఒప్పుకుంది. అయితే.. తనకు వ్యక్తిగతంగా 10 శాతం టికెట్లు ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేయగా.. వ్యక్తిగతంగా టికెట్లు ఇచ్చేది లేదని ఎస్ఆర్?హెచ్ తేల్చి చెప్పింది.

టికెట్లు ఇవ్వకపోవడంతో ఉప్పల్ స్టేడియంలో మ్యాచుల సందర్భంగా ఎస్ఆర్?హెచ్ యాజమాన్యాన్ని జగన్మోహన్ రావు ఇబ్బందులకు గురి చేసినట్లు సీఐడీ గుర్తించింది. ఇందులో భాగంగానే ఉప్పల్ స్టేడియంలో లక్నోతో జరిగిన మ్యాచ్ సందర్భంగా స్టేడియంలోని వీఐపీ గ్యాలరీలకు హెచ్?సీఏ సిబ్బంది తాళాలు వేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.

ఎస్ఆర్?హెచ్ యాజమాన్యాన్ని హెచ్?సీఏ తీవ్ర ఇబ్బందులకు గురి చేసినట్లు నిర్ధారించిన విజిలెన్స్ అధికారులు..

హెచ్?సీఏపై చర్యలకు సిఫారసు చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా హెచ్‌సీఏపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో హెచ్?సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్ రావును బుధవారం (జూలై 9) సీఐడీ అరెస్ట్ చేసింది. జగన్మోహన్ రావుతో పాటు హెచ్?సీఏ బాడీ మొత్తాన్ని అదుపులోకి తీసుకుంది సీఐడీ.

# వేమిరెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చి తప్పు చేసిందా?

**హైదరాబాద్ పెన్ పవర్:**నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.




**నెల్లూరు జిల్లాకే పరిమితమయినా...**

అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.

**తనదైన ముద్ర ఉండాలని...**

నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీకి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.

**టీడీపీలోకి వస్తూనే...**

టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉంటుంది.

# తిరుమలకు నేడు వెళుతున్నారా? అయితే దర్శనం కోసం?

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. బుధవారం అయినా భక్తుల రద్దీ ఏ మాత్రం తగ్గలేదు. భక్తుల సంఖ్య గత రెండు నెలలకు పై నుంచి ఎక్కువగా వస్తుంది. మే 15వ తేదీ నుంచి ప్రారంభమయిన రద్దీ నేటి వరకూ కొనసాగుతూనే ఉంది. తిరుమలలో స్వామి వారి దర్శనానికి గంటల సమయ పడుతుంది. జులై నెలలో సాధారణంగా భక్తుల రద్దీ తక్కువగా ఉంటుంది. అయినా సరే ఈ నెలలో రద్దీ ఎక్కువగా ఉండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సామాన్య భక్తులకు సులువుగా దర్శనం కల్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.




**సీజన్ తో సంబంధం లేకుండా...**

తిరుమలకు ఒకప్పుడు వేసవి రద్దీ మాత్రమే ఉండేది. మిగిలిన రోజుల్లో రద్దీ సాధారణంగానే ఉండేది. స్వామి వారి దర్శనం సులువుగా లభించేది. కానీ గత కొన్నేళ్ల నుంచి సీజన్ తో సంబంధం లేకుండా రద్దీ కొనసాగుతుంది. వేసవిలో అత్యధికంగా రద్దీ ఉంటుందని భావించిన భక్తులు ముందుగాని, తర్వాత కాని టిక్కెట్లను బుక్ చేసుకుని తిరుమలకు చేరుకుంటున్నారు. దీంతో తిరుమలకు నిత్యం భక్త జనం పోటెత్తుతూనే ఉంది. తిరుమల వీధులన్నీ గోవింద నామస్మరణలతో మారుమోగిపోతున్నాయి.

**21 కంపార్టుమెంట్లలో...**

ఈరోజు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోని 21 కంపార్టుమెంట్లలో భక్తులు వేచి ఉన్నారు. ఉచిత దర్శనం క్యూ లైన్ లోకి ఉదయం ఏడున్నర గంటలకు టోకెన్లు లేకుండా ప్రవేశించిన భక్తులకు శ్రీవారి దర్శనం పన్నెండు గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. టైమ్ స్లాట్ దర్శనం భక్తులకు ఐదు గంటలకు పైగానే సమయం పడుతుంది. మూడు వందల రూపాయల ప్రత్యేక దర్శనం టిక్కెట్లను కొనుగోలు చేసిన భక్తులకు మూడు నుంచి నాలుగు గంటల సమయం పడుతుంది. నిన్న శ్రీవారిని 78,320 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 24,950 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 4.66 కోట్ల రూపాయలు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

# యాజమాన్యం నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమట




**హైదరాబాద్ పెన్ పవర్:**పాశమైలారంలోని సిగాచీ రసాయన పరిశ్రమలో ప్రమాదానికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలింది. నిన్న నేషనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా పరిశీలించి ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేసింది. ఎన్ఎండీఏ బృందం పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమను పరిశీలించిన అనంతరం ప్రమాదం జరిగిన స్థలంతో పాటు ఇంత మంది మరణానికి గల కారణాలను కూడా తెలుసుకునే ప్రయత్నం చేసింది. సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో మొత్తం 44 మంది మరణించారు. ఇంత పెద్ద దుర్ఘటన ఫార్మా పరిశ్రమ చరిత్రలోనే లేకపోవడంతో షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కూడా రంగంలోకి దిగింది. రసాయన పరిశ్రమలను ఎలా నిర్వహణ చేస్తున్నారో అక్కడ పనిచేసిన అధికారులను అడిగి తెలుసుకుంది. వారిని ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేసింది.

**పాత మిషనరీలను వాడుతున్నారని...**


ఇప్పటికే మరణించిన కార్మికుల కుటుంబాలు పాత కాలం మిషనరీని వాడుతున్నారని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆ దిశగా కూడా విచారణ చేపట్టింది. రసాయన పరిశ్రమల్లో ఎప్పటి కప్పుడు యంత్ర సామగ్రిని ఆధునికీకరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ యాజమాన్యం నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ప్రమాదానికి కారణమయిందని ప్రాథమికంగా అభిప్రాయపడినట్లు తెలిసింది. ప్రమాదానికి రియాక్టర్ పేలడమే కారణమని తొలుత భావించినా మరేదైనా కారణం ఉందా? అన్న కోణంలో కూడా షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం దర్యాప్తు చేసింది. అధికారులను విచారించిన మీదట సిగాచీ పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగినట్లు నిర్ధారించినట్లు తెలిసింది.

**ఏడుగురి జాడ తెలియక...**

పరిశ్రమ అధికారులు కూడా సక్రమంగా సమాధానాలు ఇవ్వకపోవడంతో వారికి ఉన్న అవగాహనపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

దీనికి సంబంధించిన నివేదికను షనల్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సమర్పించనుంది. ఇప్పటికే పరిశ్రమను మూడు నెలల పాటు మూసివేయడంతో మళ్లీ ప్రారంభిస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది కూడా సూచించే అవకాశాలున్నాయి. ఇక సిగాచీ పరిశ్రమ ప్రమాదంలో ఏడుగురు జాడ ఇంత వరకూ తెలియలేదు. శిధిలాల్లో లభ్యమైన మానవ శరీర భాగాలతో కుటుంబ సభ్యుల రక్తనమూనాలతో డీఎన్ఏ పరీక్షలు నిర్వహించినప్పటికీ సరిపోలక పోవడంతో ఆ ఏడుగురు జాడ కోసం మాత్రం ఇంకా అన్వేషణ కొనసాగుతూనే ఉంది.

# అనిల్ అంబానీకి ఢిల్లీ హైకోర్టు ఉపశమనం.. పెరిగిన స్టాక్ ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:**వ్యాపారవేత్త అనిల్ అంబానీకి ఢిల్లీ హైకోర్టు నుంచి పెద్ద ఊరట లభించింది. రిలయన్స్ పవర్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా, బీఎస్ఈకి ఇచ్చిన సమాచారం ప్రకారం.. రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ రిలయన్స్ %చీఖ% సన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యుత్ కొనుగోలు ఒప్పందం ప్రతిపాదిత రద్దుపై ఉపశమాన్ని పొందింది. దీంతో రిలయన్స్ పవర్ స్టాక్ నేడు పెరుగుదలను చూసింది. రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ %చీఖ% సన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ ఎనర్జీ వ్యాపారంలో ఉంది. ఇటీవల సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఈ సంస్థతో కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసుకోవడం గురించి మాట్లాడింది. దీనిపై రిలయన్స్ పవర్ ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ కేసును విచారిస్తున్నప్పుడు యథాతథ స్థితిని కొనసాగించాలని కోర్టు ఆదేశించటంతో అనిల్ అంబానీకి సంస్థకు భారీ ఊరట లభించింది. బలవంతపు చర్యలు వద్దని కోర్టు సూచించింది. ఇటీవల ఆర్‌కామ్ రుణ ఖాతాలపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీసుకున్న చర్య రిలయన్స్ పవర్‌పై ఎటువంటి ప్రభావం చూపదని కంపెనీ గతంలోనే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. రిలయన్స్ కమ్యూనికేషన్స్ రుణ ఖాతాను మోసంగా ప్రకటించాలన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయం రిలయన్స్ పవర్ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక స్థితి, వాటాదారులు, ఉద్యోగులు లేదా ఇతర వాటాదారులపై ఎటువంటి ప్రభావం చూపదని అనిల్ అంబానీ కంపెనీ స్పష్టం చేసింది.

# కల్తీ కల్లు బాధితులపై నిమ్స్ హెల్త్ బులెటిన్.. ముగ్గురి పరిస్థితి విషమం




**హైదరాబాద్ పెన్ పవర్:**కల్తీ కల్లు సేవించి అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్లో ముగ్గురి పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనలో మొత్తం 20 మంది ఆసుపత్రిలో చేరగా, వారి ఆరోగ్య పరిస్థితిపై నిమ్స్ వైద్యులు బుధవారం హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. నిమ్స్ జనరల్ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఎంవీఎస్ సుబ్బలక్ష్మి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విషమంగా ఉన్నవారిలో మోనప్ప అనే వ్యక్తికి వెంటిలేటర్ సహాయంతో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే, దేవదాస్ అనే బాధితుడికి ఇదివరకే డయాలసిస్ చేస్తుండగా, కృష్ణయ్య అనే మరో బాధితుడికి కూడా డయాలసిస్ నిర్వహించాలని నిర్ణయించినట్లు ఆమె వివరించారు.

మిగిలిన 17 మంది బాధితుల ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని డాక్టర్ సుబ్బలక్ష్మి స్పష్టం చేశారు. వారందరినీ వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తోందని, అవసరమైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు.


# అంతరిక్షంలో రైతు అవతారం.. మెంతి, పెసర పండిస్తున్న శుభాంశు శుక్లా

హైదరాబాద్ పెన్ పవర్:అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సరికొత్త ప్రయోగాలతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఆయన తాజాగా రైతు అవతారమెత్తి అంతరిక్షంలో మనందరికీ సుపరిచితమైన మెంతి, పెసర పంటలను పండిస్తున్నారు. గురుత్వాకర్షణ శక్తి లేని (జీరో గ్రావిటీ) వాతావరణంలో ఈ మొక్కల పెరుగుదల ఎలా ఉంటుందోనని ఆయన అధ్యయనం చేస్తున్నారు.

ఈ ప్రయోగంలో భాగంగా, శుభాంశు శుక్లా గాజు పాత్రలలో మెంతి, పెసర విత్తనాలను నాటారు. ఐఎస్ఎస్‌లోని ప్రత్యేక నిల్వ ఫ్రీజర్‌లో వాటిని ఉంచి అవి మొలకెత్తే విధానాన్ని ఫొటోలు తీశారు. ఈ పరిశోధనలో ధార్వాడ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన రవికుమార్ హొసమణి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన సుధీర్ సిద్దపురెడ్డి అనే ఇద్దరు శాస్త్రవేత్తలు శుక్లాకు సహకరిస్తున్నారు. యాత్ర ముగించుకుని భూమికి తిరిగి వచ్చాక, ఈ మొలకలలోని జన్యు మార్పులు, పోషక విలువలను విశ్లేషించనున్నట్లు యాక్సియం స్పేస్ సంస్థ తెలియజేసింది.

వ్యవసాయ ప్రయోగాలతో పాటు శుభాంశు శుక్లా మరిన్ని కీలక పరిశోధనలు కూడా చేస్తున్నారు. జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సిజన్‌తో పాటు జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంపై మైక్రోఆల్గేలను అధ్యయనం చేస్తున్నారు. అలాగే, మానవ మూలకణాలు (స్టెమ్ సెల్స్), వ్యోమగాముల మానసిక సామర్థ్యం, కండరాల పనితీరు వంటి అంశాలపైనా పరిశోధనలు కొనసాగిస్తున్నారు.

ఈ ప్రయోగాల గురించి శుక్లా మాట్లాడుతూ, "భూమిపై ఉన్న పరిశోధకులకు, అంతరిక్ష కేంద్రానికి మధ్య వారధిగా ఉంటూ ఈ పరిశోధనలు నిర్వహించడం గర్వంగా, ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. యాక్సియం-4 ప్రైవేట్ స్పేస్ మిషన్‌లో భాగంగా శుభాంశు శుక్లా గత వారమే మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఐఎస్ఎస్‌కు చేరుకున్న విషయం తెలిసిందే.



# మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు .. అతి భారీ వర్షాలేనట

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో రాబోయే మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పాటు కొన్ని జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, మరికొన్ని జిల్లాల్లో మోస్తరు వర్షాలు, కొన్ని జిల్లాల్లో తేలిక పాటి జల్లులు పడతాయని పేర్కొంది. బలమైన ఈదురుగాలులు వీస్తాయని, గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ప్రజలు హోర్డింగ్ లు చెట్ల కింద ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని వెల్లడించింది.

**తెలంగాణలో ఈ జిల్లాలో...**

అయితే కొన్ని జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబాద్, నల్లగొండ, ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలెర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.




**ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు...**

నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడంతో పాటు అల్పపీడనం, ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోనూ మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరకోస్తా ప్రాంతంలో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. దక్షిణ కోస్తా ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని వాతావరణ శాఖ చెప్పింది. రాయలసీమలో మాత్రం తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ చెప్పింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడతాయని వాతావరణ కేంద్రం తెలిపింది.

## భోజనానికి వస్తున్నానని అమ్మకు ఫోన్ చేసి.. బ్రిడ్జిపై నుంచి దూకేసిన డాక్టర్!



హైదరాబాద్ పెన్ పవర్: భోజనానికి ఇంటికి వస్తున్నానని తల్లికి ఫోన్ చేసి చెప్పిన ఒక యువ వైద్యుడు కొద్దిసేపటికే వంతెనపై నుంచి నీటిలోకి దూకిన ఘటన ముంబైలో తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రి నుంచి ఇంటికి బయలుదేరిన ఆయన మార్గమధ్యలో ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ముంబైలోని ప్రఖ్యాత జేజే హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్ ఓంకార్ (32) జూలై 7వ తేదీ రాత్రి విధులను ముగించుకుని కారులో ఇంటికి బయలుదేరారు. ఈ క్రమంలో తన తల్లికి ఫోన్ చేసి భోజనానికి వస్తున్నట్లు తెలిపారు. అయితే, రాత్రి సుమారు 9:40 గంటల సమయంలో ముంబైని నవీ ముంబైతో కలిపే అటల్ సేతు వంతెనపై తన కారును ఆపారు. ఆ తర్వాత ఒక్కసారిగా వంతెన పైనుంచి నీటిలోకి దూకేశారు.

గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, వంతెనపై ఆపి ఉన్న కారును, అందులోని ఐఫోన్‌ను గుర్తించారు. కారు రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా ఆ వ్యక్తి డాక్టర్ ఓంకార్‌గా నిర్ధారించారు.

ప్రస్తుతం కోస్ట్ గార్డ్ సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా డాక్టర్ ఓంకార్ ఆచూకీ కోసం రెండు రోజులుగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఇంటికి భోజనానికి వస్తున్నానని చెప్పిన ఆయన, ఇంతటి తీవ్ర నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్నది మిస్టరీగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్ పెద్దలను కలవకుండానే ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చించేందుకు సోమవారం ఆయన దేశ రాజధానికి వెళ్లారు. ఈ పర్యటనలో ఆయన పూర్తిగా పాలనాపరమైన అంశాలపైనే దృష్టి సారించడం గమనార్హం.పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయి, తెలంగాణలో క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. రాబోయే ఖేలో ఇండియా క్రీడలను, 2036 ఒలింపిక్స్‌లోని కొన్ని ఈవెంట్లను రాష్ట్రంలో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పీయూష్ గోయల్‌తో సమావేశమై రాష్ట్రానికి యూరియా సరఫరా, జహీరాబాద్ స్మార్ట్ సిటీకి నిధులు, వరంగల్ విమానాశ్రయం అభివృద్ధి, పారిశ్రామిక కారిడార్లకు ఆర్థిక చేయూత వంటి అంశాలపై చర్చించారు.ఈ పర్యటనలో రాజకీయాలతో పాటు క్రీడా, సినీ రంగ ప్రముఖులతోనూ సీఎం సమావేశమయ్యారు. టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్‌తో భేటీ కాగా, తెలంగాణలో క్రీడాభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్ కూడా సీఎంను కలిసి రాష్ట్రంలో ఫిల్మ్ స్టూడియో నిర్మాణానికి ఆసక్తి చూపారు. అయితే, ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలతో ఎవరితోనూ భేటీ కాకుండానే తిరిగి రావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## హైదరాబాద్ లో చైనా రుచులు: వామ్మో 50 ఏళ్ళకి ముందే చైనీస్ ఫుడ్ క్రేజ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ సిటీ నగరంలో చైనా రెస్టారెంట్ల గురించి అడిగితే సెకను కూడా ఆలోచించకుండా గుర్తొచ్చే పేరు హైకింగ్ రెస్టారెంట్. హిమాయత్‌నగర్లో ఉన్న ఈ ఫేమస్ రెస్టారెంట్ చైనీస్ రుచులు, వంటకాలు సిటీలో ఫేమస్ కాకముందే అంటే 1970ల నుంచే నోరూరించే చైనీస్ వంటకాలను అందిస్తోంది. 1972 నుండి వారసత్వం: హైకింగ్ రెస్టారెంట్ మొదట కేవలం ఒక వ్యాపారంగా స్టార్ట్ కాలేదు, తల్లిదండ్రుల ప్రేమ నుంచి పుట్టింది. 1972లో అఫో, అకుంగ్ అనే దంపతులు హైదరాబాద్‌లో పిల్లల చదువుల ఖర్చులను కోసం ఈ రెస్టారెంట్‌ని ప్రారంభించారు. "మా తల్లిదండ్రులు మమ్మల్ని మంచి స్కూల్లో చేర్చాలని కోరుకున్నారు. ప్రతి వీకెండ్లో మేము మంచి ఆహారం కోసం ఇంటికి వచ్చే వాళ్ళం. నేడు మేము వడ్డించే ప్రతి వంటకంలోనూ కూడా అదే ప్రేమ ఉంటుంది" అని 1980లో రెస్టారెంట్‌లో చేరిన ప్రస్తుత ఓనర్ చెప్పుకొచ్చారు. ఐదు దశాబ్దాలకు పైగా గడిచినా హైకింగ్ ఇప్పటికీ పటిష్టంగా కొనసాగుతుంది. ఇప్పుడు సిటీలో మూడు బ్రాంచులతో చైనా రుచులను అందిస్తుంది.

హైదరాబాద్లో ఉన్న హైకింగ్ బ్రాంచులు చూస్తే హిమాయత్‌నగర్, రోడ్ నెం. 36 జూబ్లీ హిల్స్, టెక్%ు% కార్పొరేట్ ఉద్యోగుల కోసం ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో ఉన్నాయి. ప్రతి బ్రాంచ్ అసలైన వంటకం రుచులను అందిస్తూ కస్టమర్ల మనసు గెలుచుకుంటోంది.

హైకింగ్‌లో తప్పక రుచి చూడాల్సిన వంటకాలు: హైకింగ్ మెనూలో ఇక్కడి ఆహారం ఎప్పుడూ తాజాగా, చైనీస్ పద్ధతులతో పాటు హైదరాబాదీ రుచితో వండుతారు. చికెన్ కార్న్ సూప్, చిల్లీ ప్రాన్స్, బాంబూ చికెన్ రైస్, క్రిస్పీ థ్రెడ్ చికెన్, జింజర్ గార్లిక్ చికెన్, చికెన్ పకోడా, చైనీస్ చాప్ సూయ్, మంచూరియన్ బాల్స్ ఇక్కడ ఫేమస్.

హైకింగ్ హిమాయత్‌నగర్ బ్రాంచుల్లోకి అడుగుపెడితే మీరు కాలంలో వెనక్కి వెళ్ళినట్లు అనిపిస్తుంది. లోపలి చాల సింపుల్గా, కొంచెం పాతబడినట్లు ఉంటుంది. ఇక్కడ అదే ప్రత్యేకత. చాలా కాలంగా వస్తున్న కస్టమర్లు రెస్టారెంట్ వాతావరణం స్కూల్స్ డేస్, ఆదివారం ఫ్యామిలీతో విందు చేస్తున్నట్లు గుర్తుకు తెస్తుందని అంటారు. హైదరాబాద్‌లో చైనీస్ ఆహార సంస్కృతి: హైదరాబాద్‌లో ముఖ్యంగా యువతలో చైనీస్ వంటకాల పట్ల ఇంట్రెస్ట్ పెరిగింది. స్పైసీ నూడుల్స్ నుండి ఫ్రైడ్ రైస్ వరకు హైదరాబాదీలు ఈ రుచులను ఇష్టపడతారు. హైకింగ్ ఈ ట్రెండ్‌కు అనుగుణంగా స్థానిక రుచులకు తగినట్లుగా చైనీస్ ఆహారాన్ని అందిస్తూ పేరును నిలబెట్టుకుంది. ఇక్కడ రెండు స్టార్టర్స్, సూప్, మెయిన్ కోర్స్, డ్రింక్స్ తో భోజనం కోసం దాదాపు రూ. 800 నుండి రూ. 1000 వరకు ఖర్చవుతుంది. హైకింగ్ ఎందుకు స్పెషల్ : 50 సంవత్సరాల పైగా హైదరాబాద్‌లో చరిత్ర, ఐదు దశాబ్దాలకు పైగా నాణ్యత, రుచిని కొనసాగిస్తుంది. అసలైన చైనీస్ వంటకాలకి కేర్ ఆఫ్ అడ్రసుగా కూడా నిలిచింది. తరతరాలుగా కుటుంబ సభ్యులే దీనిని నడుపుతున్నారు. అందరికీ నచ్చే వాతావరణం, నాణ్యమైన ఆహారం ఇంకా తక్కువ ధరలో లభిస్తాయి. హైకింగ్ అంటే కేవలం రెస్టారెంట్ కాదు, అది ఒక హైదరాబాదీ ఫుడ్ లెజెండ్. మీరు హైదరాబాద్‌లో నిజమైన చైనీస్ ఆహారాన్ని కోరుకుంటే ఇతర రెస్టారెంట్లను వదిలేసి నేరుగా హైకింగ్‌కే వెళ్తారు.

## హెచ్ఎం వేధిస్తున్నారంటూ రోడ్డెక్కిన బాలికలు

- కోటపల్లిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ఆందోళన
- ఫిర్యాదు చేస్తే టీసీ ఇస్తానని బెదిరిస్తున్నారని ఆరోపణ
- ప్రస్తుత హెచ్ఎంను తొలగించి మహిళను నియమించాలని డిమాండ్




**హైదరాబాద్ పెన్ పవర్:** మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. తమ హెడ్ మాస్టర్ (హెచ్ఎం) తీరుకు నిరసనగా విద్యార్థినులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పీఓ మేడం రావాలంటూ నినాదాలు చేస్తూ నిరసనను వ్యక్తం చేశారు. పాఠశాల హెచ్ఎం అసభ్యకరంగా మాట్లాడుతూ తమను ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు ఆరోపించారు. వసతి గృహంలో సరైన భోజనం పెట్టడం లేదని, ఈ విషయంపై ఎవరికైనా ఫిర్యాదు చేస్తే టీసీ ఇచ్చి పంపిస్తానని బెదిరిస్తున్నారని వాపోయారు. రెండు రోజుల క్రితం కూడా ఇదే విధంగా ఆందోళన చేసేందుకు ప్రయత్నించగా, హెచ్ఎం తమను బుజ్జగించి తిరిగి పాఠశాలకు పంపించారని తెలిపారు. ఈ సమస్యపై ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడం వల్లే తాము రోడ్డెక్కాల్సి వచ్చిందని విద్యార్థినులు పేర్కొన్నారు. బాలికల పాఠశాలలో మహిళా హెచ్ఎంను నియమిస్తే తమకు ఇలాంటి ఇబ్బందులు ఉండవని, వెంటనే ప్రస్తుత హెచ్ఎంను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన విషయం తెలుసుకున్న కోటపల్లి ఎస్ఐ రాజేందర్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, విద్యార్థినులకు న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## అలనాటి నటి ముచ్చర్ల అరుణ ఇంట్లో ఈడీ సోదాలు

- భర్త మోహన్ వ్యాపార లావాదేవీలపై తనిఖీ
- చెన్నై కపాలీశ్వరర్ నగర్‌లోని బంగ్లాలో ఈడీ రైడ్స్
- నిర్మాణ రంగంలో ఉన్న మోహన్ గుప్తాపై ఆరోపణలు
- 10 మందికి పైగా అధికారులతో కొనసాగుతున్న తనిఖీలు
- వివాహం తర్వాత నటనకు దూరమైన ముచ్చర్ల అరుణ



**హైదరాబాద్ పెన్ పవర్:** అలనాటి ప్రముఖ సినీ నటి, 'సీతాకోక చిలుక' ఫేమ్ ముచ్చర్ల అరుణ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించడం కలకలం రేపింది. చెన్నైలోని కపాలీశ్వరర్ నగర్‌లో ఉన్న ఆమె బంగ్లాలో బుధవారం ఈ తనిఖీలు జరిగాయి. అరుణ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ గుప్తాకు సంబంధించిన వ్యాపార లావాదేవీలలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. మోహన్ గుప్తా నిర్మాణ రంగ వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఆయన ఆర్థిక కార్యకలాపాలకు సంబంధించి అందిన సమాచారం మేరకు, 10 మందికి పైగా అధికారులతో కూడిన ఈడీ బృందం ఈ సోదాలను చేపట్టినట్లు సమాచారం. ఈ తనిఖీలలో భాగంగా అధికారులు కీలకమైన పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్నారు. భారతీరాజా దర్శకత్వంలో వచ్చిన 'సీతాకోక చిలుక' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ముచ్చర్ల అరుణ, ఆ తర్వాత 'చంటబ్బాయ్', 'జస్టిస్ చౌదరి' వంటి చిత్రాలలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. వివాహం తర్వాత ఆమె నటనకు పూర్తిగా దూరమై, కుటుంబ జీవితానికే పరిమితమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె పేరు ఈడీ సోదాల రూపంలో వార్తల్లోకి రావడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.